# కథ



నల్లటి బ్రీఫ్‌కేస్ తెరిచి, అందులోని కాగితాలని బైటికి తీసాడు ఎంతో ఆదుర్దాతో, అతను వాటిని జాగ్రత్తగా పరీక్షించి, మళ్లీ లోపల పెట్టాడు.

హాలులోకి అతని వెనకాలే వచ్చిన ఆవిడ కూడా ఆదుర్దాపడు, 'దేనికోసమైనా వెదుకుతున్నారా?' అని అడిగింది.

'లేదు. సీరియస్‌గా వున్న రోగుల ఫైల్స్ వున్నాయో లేదో అని చూస్తున్నాను. నిన్న రాత్రి వాటిని పరిశీలించడానికి ఇంటికి తీసుకు వచ్చాను.'

# గాజుగోళీలు


పర్షియన్ మూలం–పారి మన్సూరి

అనువాదం: ఎస్.ఎస్.ప్రభాకర్ రావు

తను నల్లకోటు వేసుకున్నాడు. అతని కళ్లలో ఏదో ఆందోళన. 'మంచు దట్టంగా వుంది. నేను ఉదయాన్నే బయలుదేరి వెళ్లాలి. చలి ఇంజెన్ పూర్తిగా గడ్డకట్టుకుపోయింది. అది పూర్తిగా పాడయిపోయింది. నువ్వు పొగడ్తలతో ముంచేసాడు. 'మీరు కర్తవ్యానికి ఎంత అంకితంగా వుంటారో నాకు తెలుసు. కాని ఈ మంచులో కారు మా వీధిలోకి రావడం కష్టం', అని అన్నాడు. అతను చెప్పేది నిజమే! వీధధి మొదలు దాకా వెళ్లి టాక్సీ కోసం నిరీక్షించడం తప్పదు.

'మరీ ఇంత తొందరగానా? ఫలహారం తయారు చేసాను. వెళ్లేముందు కొంచెం తిని వెళ్లండి', ఆవిడ ఆప్యాయంగా అంది. 'అను టాక్సీ ఎప్పుడు పంపిస్తున్నాడు?'

'తినడానికి వ్యవధిలేదు. సిమీన్. నువ్వేమీ దిగులుపడకు. ఆసుపత్రికి చేరుకున్నాక ఏదో వొకటి తింటానులే. టాక్సీ ఆరున్నరకి వస్తుంది. ఇవ్వాళ మరీ చలిగా వుంది. ఎక్కడ చూసినా మంచు గడ్డకట్టి వుంది.

ఈ రోజు నువ్వు బైటికి వెళ్లాల్సిన అవసరం లేదనుకుంటాను అన్నాడు.

అతను తన సమస్యల ప్రపంచంలోనే నిమగ్నమై వున్నాడని ఆమెగ్రహించింది. డైనింగ్ టేబుల్ మీదకి భోజనం సమకూర్చడానికి ప్రతీ షాపు దగ్గర ఎన్ని క్యూలలో నించోవలసి వస్తోందో అతనికి తెలియు. ఆమె మౌనంగా వుండిపోయింది. లోపల కొంత కోపం కూడా వుంది.

ఏదో వెలితిగా వుందని అతను గ్రహించాడు. కాని తనలో ఏదో తప్పు వుందని అంగీకరించలేక పోయాడు. 'నీ గురించి కూడా నేను బాధపడలేను. నీ గురించి, తారానె గురించి నువ్వు జాగ్రత్త తీసుకో', అని అన్నాడు.

సరిగ్గా అతను బయటికి వెళ్లే సమయానికి నాలుగైదు ఏళ్ల అమ్మాయి ఓ గదిలోంచి బైటికి వచ్చింది. నల్లటి పూలు నైట్ డ్రెస్‌లో వున్న ఆ అమ్మాయి హుషారుగా తెల్ల ముంగిసలా వుంది. అతని వైపు పరుగు పరుగున వచ్చి, 'డాడీ, ఒక్క క్షణం ఆగు. అప్పుడే వెళ్లవద్దు. నిన్ను నేనొక విషయం అడగాలి.' అని అంది.

ఆమెని ఎత్తుకుని, ఆప్యాయంగా గులాబి చెక్కిళ్లని ముద్దు పెట్టుకుని, ఆమె జుత్తుని తన చేతుల నిమురుతూ, 'ఇంత పెందరాళే ఎందుకు లేచావమ్మా!' అని అడిగాడు.

'నువ్వు అడిగే విషయం వెంటనే అడుగు. నాకు ఎక్కువ టైమ్ లేదు. పెందరాళే వెళ్లాలి ఈ ఉదయం' అన్నాడు.

ఆ అమ్మాయి తలవంచుకుని నిరుత్సాహంగా 'నువ్వు పెందరాళే వెళ్లడం నాకు ఇష్టం లేదు. నువ్వు రోజూ పెందరాళే వెళ్లిపోతున్నావు.'

ఆమె చుబుకాన్ని తన చేతితో ప్రేమగా ఎత్తి, ఆమె కళ్లలోకి ఆప్యాయంగా చూస్తూ, 'తారానె, నా బంగారు తల్లీ. ఇలా చూడమ్మా. ఈ రోజు నేను పెందరాళే వెళ్లక తప్పదమ్మా. రోగులూ గాయపడ్డ వాళ్లూ ఎందరో నాకోసం ఆసుపత్రిలో ఎదురు చూస్తూ వుంటారు. నువ్వు అడిగేది ఏదో త్వరగా అడుగు తల్లీ!

'ఈ రోగులకి ఎప్పుడు నయమవుతుంది, డాడీ? వాళ్లు ఎప్పుడూ అనారోగ్యంగానే వుంటున్నారు?'

'లేదమ్మా, వాళ్లు ఎప్పుడూ అనారోగ్యంగా వుండడం లేదు. కొందరు నయమయ్యాక వెళ్లిపోతుంటారు. కాని యుద్ధం రోజులు కదా! మళ్లీ దక్షిణ వైపు నుంచి గాయపడ్డ వాళ్లు ఆసుపత్రిలో చేరుతుంటారు.

'ఔను, నాకు తెలుసు. టివిలో చూసాను. అక్కడ ఎప్పుడూ బాంబుల వర్షం కురుస్తూనే వుంటుంది. ఆ బాంబులు ఇక్కడ కూడా పడతాయా, డాడీ?'



ఆ ఆలోచన అతణ్ని ఆందోళనకి గురిచేసింది. ఆ అమ్మాయిని అక్కున చేర్చుకుని, 'ఆ బాంబులు ఇక్కడికి రావు. వాళ్లకి అంత ధైర్యం లేదు. ఇంకీ నువ్వు నన్ను అడగాలనుకున్న ప్రశ్న ఏమిటి? మరచిపోయావా?'

'నువ్వు ఎప్పుడైనా ఇంద్రధనస్సు చూసావా, డాడీ?' అని అడిగింది.

ఆ ప్రశ్న అతణ్ని అయోమయం పాలు చేసింది ఆ సమయంలో ఆమె అలాంటి ప్రశ్నవేస్తుందని అతను అనుకోలేదు. తను సరిగా వినిపించుకోలేదేమోనని అనుమానపడ్డాడు.

'నేను చూసానమ్మా. ఇంతకీ నువ్వు అలా ఎందుకు అడిగావు?'

ఆమె కళ్లలో ఒక రకమ్మైన వెలుగు. 'బనాఫ్షె నిన్న ఇక్కడికి వచ్చింది. ఆమె దగ్గర ఒక మంచి బొమ్మల పుస్తకం వుంది. బొమ్మలు చాలా బాగున్నాయి. వాటిలో ఇంద్రధనస్సు బొమ్మ కూడా వుంది డాడీ. ఇంద్రధనుస్సు ఎవరూ చూడలేదని బానాఫ్షె అంది.

కొంతసేపు నిశ్శబ్దం. అతను ఆమెని కిందికి పిలిచి, మళ్లీ ముద్దు పెట్టుకున్నాడు. 'బానాఫ్షె చెప్పింది తప్పమ్మా. ఇంద్రధనుస్సుని అందరూ చూడగలరు. నువ్వూ, బానాఫ్షె కూడా తప్పక చూస్తారు ఒక రోజు. ఇంక నేను బయలుదేరాలి. ఇంక ఏమైనా అడగదలిస్తే మమ్మీని అడుగు. జవాబులు చెబుతుంది.

★★★

గడ్డ కట్టిన మంచు మీద అతను జాగ్రత్తగా నడుస్తూ వీది మొదలు చేరుకున్నాడు. అమ్మాయి వేసిన ప్రశ్న అతని మస్తిష్కంలో మెదలుతూనే వుంది. ఆమెకి ఇంద్రధనుస్సు విషయం ఎలా తెలిసేది? బొమ్మల ద్వారా తప్ప? కాలుష్యపూరితమైన కాంక్రీటు మహారణ్యం లాంటి పట్టణంలో ఆకాశమం పొగతో నిండిపోయి వుంది. ఇక్కడ ప్రస్తుతం ఇంద్రధనుస్సు తాలూకు జ్ఞాపకాలే తనకి అందని ఎండమావులు అయిపోయాయి. ఆ ఆలోచనలతో అతని గుండె బరువెక్కిపోయింది. వీధి మొదలుకి ఎలాగో చేరుకోగలిగాడు.

ఆమె కళ్లలో ఒక రకమైన వెలుగు. 'బనాఫ్షె నిన్న ఇక్కడికి వచ్చింది. ఆమె దగ్గర ఒక మంచి బొమ్మల పుస్తకం వుంది. బొమ్మలు చాలా బాగున్నాయి. వాటిలో ఇంద్రధనస్సు బొమ్మ కూడా వుంది డాడీ. ఇంద్రధనుస్సు ఎవరూ చూడలేదని బానాఫ్షె అంది.
కొంతసేపు నిశ్శబ్దం. అతను ఆమెని కిందికి పిలిచి, మళ్లీ ముద్దు పెట్టుకున్నాడు.



టాక్సీ డ్రైవర్ ఆగా తనని బాగా తెలుసు. టాక్సీ దిగి కారు డోర్ తెరిచాడు. లోపల కూర్చున్నాక, అతను పలకరిస్తూ, 'మీరు ఆరోగ్యంగా వున్నారని ఆశిస్తున్నాను. మిమ్మల్ని మీ ఇంటి దగ్గర పిక్ అప్ చెయ్యలేకపోయినందుకు క్షమించండి, డాక్టర్. ఈ మంచు వల్ల రాలేక పోయా.'

'నువ్వేమీ బాధపడకు ఆగా ఈ మాత్రం నడవడం నాకు కూడా మంచిదే. నీ కడుపు ఎలా వుంది ఇప్పుడు? నేను ఇచ్చిన మాత్రలు ఏమైనా పనిచేసాయా?'

'ఫని చేసాయండి. ఇప్పుడు నేను బాగున్నాను. మీరు ఎప్పుడూ మా దగ్గరే వుండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఇవి చాలా గడ్డు రోజులు డాక్టర్. అందరూ ఏవో రోగాలు, కష్టాలతోనే వున్నారు. కడుపునొప్పులు, మానసిక ఒత్తుళ్లు వీటన్నిటికీ మూల కారణం మానసిక ఆందోళన. పెళ్లాన్నీ, పిల్లలనీ పోషించడానికి గాడిద చాకిరీ చెయ్యాల్సి వస్తోంది. కిందటి నెల మా పెద్దబ్బాయి సైన్యంలో చేరాడు. వాడికి ఇంకా పదిహేనేళ్లే! ఈ నెలంతా వాళ్ల అమ్మ ఏడుస్తూనే వుంది. ఆమెలో ఏదో ఆవేదన. కంటికి నిద్రలేదు. రాత్రి అలసిపోయి ఇంటికి చేరుకుంటాను కాని నా అలసటని మరచిపోయి ఆమెకి ధైర్యం చెప్పాల్సి వస్తోంది. నాలుగు రోజుల నుంచి జ్వరం, శరీరమంతా వణకు. ముఖమంతా పసుపు పచ్చగా తయారయింది. ఒక రోజు సెలవు తీసుకుని ఆమెని ఆసుపత్రికి తీసుకు రావాలి, డాక్టర్. జబ్బు ఏమిటో అంతు పట్టడం లేదు. మలేరియాయో? టీబీయో? ఎలాంటి జ్వరం అయివుంటుంది, డాక్టర్?'

'నువ్వేమీ దిగులుపడకు, ఆగా, 'అతను ధైర్యం చెప్పడానికి ప్రయత్నించాడు. 'రేపు ఉదయం తప్పకుండా ఆమెని తీసుకురా. ఆమెని పూర్తిగా పరీక్షిస్తాను. అవసరమైతే కొన్ని టెస్టులు చేస్తాను. మందు రాసిస్తాను. ఆమె ఆరోగ్యం తప్పకుండా బాగుపడుతుంది.

రోడ్డు మీద మెల్లగా టాక్సీ కదులుతోంది. జారిపోకుండా వుండడానికి చక్రాలకి గొలుసులు వున్నాయి. అయినా, వాటిని అదుపు చెయ్యడం చాలా కష్టంగా వుంది. టాక్సీని ఆగా జాగ్రత్తగా నడుపుతున్నాడు. తమకు దాపురించిన గడ్డు రోజులు గురించి, డాక్టర్ మంచి తనాన్ని గురించీ మాట్లాడుతూనే వున్నాడు.

కాని డాక్టర్ ఇదేమీ వినడం లేదు. తన ఆలోచనలతో తాను మునిగి వున్నాడు. తన కూతురు వేసిన ప్రశ్నా, ఇంద్ర ధనుస్సు చిత్రమూ తన మనసులో తారాడుతూనే వున్నాయి.

అప్పుడు అతను గుర్తించాడు. అంతా మారిపోయింది. తనే ఎంతో మారిపోయాడు. ఎన్నో ఏళ్ల క్రితం అతనికి ప్రకృతి అంటే ఏమిటో తెలిసేది. శని, ఆదివారాలలో పట్టణంలో ఎప్పుడూ వుండేవాడుకాడు. స్నేహితులతో కలిసి కొండలలోనూ, కోనలలోనూ ఎంతో ఆనందమయమైన కాలాన్ని వెళ్లబుచ్చేవాడు. ఆకాశంలో సూర్యకిరణాలు ఉదయించే సమయంలో బయలుదేరి టోచల్ కొండపైకి చేరుకునేవారు. తమ యువ హృదయాలని నింపే ఆ నాటి కొండగాలి ఎంత ఆహ్లాదకరంగా వుండేది! నీరూ, వెలురూ అందించే మోహన సంగీతం, ఆ పక్షులూ, ఆ నాటి జీవితమూ తనని పూర్తిగా వివశం చేసేవి.

తనకి సంగీతమంటే ప్రాణమని గుర్తించడానికి కొం వ్యవధి దొరికిన రోజునలవి! ముఖ్యంగా, అతనికి శాస్త్రీయ సంగీతం ఇష్టం. తరచు కచేరీలకు వెడుతూండేవాడు. సిమీన్ కలిసి పదేళ్లు అయింది. ఒక ఆసుపత్రిలో తాను హౌస్ సర్జన్ పని చేస్తుండేవాడు. ఆ రోజుల్లో సిమీన్ సంగీత కళాశాలలో ఆఖరి సంవత్సతదరం చదువుతూ వుండేది. తనకి

స్నేహితులతో
కలిసి కొండలలోనూ,
కోనలలోనూ ఎంతో
ఆనందమయమైన కాలాన్ని
వెళ్లబుచ్చేవాడు. ఆకాశంలో
సూర్యకిరణాలు ఉదయించే
సమయంలో బయలుదేరి
టోచల్ కొండపైకి
చేరుకునేవారు.

## అదృష్టం ఒడిలో ముమైత్‌ఖాన్!!



ఒకానొకప్పుడు కొరడా రాణి, రౌడి రాణి, పంచ కళ్యాణి-దొంగల రాణి చిత్రాలతో తెలుగు తెరను ఉర్రూతలూగించిన జ్యోతి లక్ష్మి, విజయలలిత, అనూరాధల బాటలోనే ఇప్పుడు ముమైత్ ఖాన్ కూడా నడుస్తోంది. ఆమె' మైసమ్మ ఐపిఎస్' చిత్రంలో ప్రధాన భూమిక పోషిస్తోంది. పోలీసాఫీసర్‌గా నటిస్తోంది. 'ఎవడైతే నాకేంటి' సినిమాలో ముమైత్ ఖాన్ మొదటి సారిగా పోలీసాఫీసర్‌గా నటించింది. అప్పుడామె నటనలో 'స్పార్క్'ని గమనించిన దాసరి, ఇప్పుడీ ఐపిఎస్ చిత్రంలో అవకాశాన్ని కల్పించారు. ఐటమ్ సాంగ్స్‌కి పరిమితమయిన ముమైత్ ఖాన్ , ఇప్పుడీ సినిమాతో యాక్షన్ హీరోయిన్ కాబోతోంది. అదృష్టం వెన్నంటి ఉందేమో! ఆల్రెడీ ఈ సినిమాలోని పాటలు ప్రజాదరణ పొంది ట్రిపుల్ ప్లాటినం డిస్క్ ఫంక్షన్ కూడా చేసుకున్నాయి.శ్రీలేఖ సంగీతం సమకూర్చిన ఈ సినిమాలోని పాటలు రెండు సూపర్‌గా ఉంటే మిగిలినవి బాగున్నాయి.

బాగా జ్ఞాపకం వుండి. ఆ రోజు ఆ కళాశాల వాళ్లు నిర్వహిస్తున్న సంగీత విభావరి కార్యక్రమం జరుగుతోంది. బిథోవన్ ఆరవ సింఫోనీలో సిమీన్ క్లారినెట్ వాయించింది. ఆ క్షణంలో అతను ఆమెను ప్రేమించాడు. ఒక ఏడాది తరవాత పెండ్లాడాడు.

మళ్లీ ఇప్పుడు గుర్తుకు వస్తోంది. ఎన్నో ఏళ్ల క్రితం వాళ్లు ఇద్దరూ డెమావెండ్ అనే గ్రామానికి వెళ్లారు. కొండపైకి ఎక్కడం మొదలు పెట్టకుండానే ఉరుములు, మెరుపులు ఆకాశాన్ని హడలు కొట్టాయి. కుంభవృష్టి. మొదలు పెట్టినంత తొందరగానే వర్షం అకస్మాత్తుగా ఆగిపోయింది. సూర్యుడు తన కిరణాలతో మబ్బులని చీల్చుకుని వచ్చి నీలాకాశంపై రమ్యమైన ఇంద్రధనుస్సుని చిత్రించాడు. ఆ అపూర్వ దృశ్యాన్ని వాళ్లిద్దరూ ఆనందపారవశ్యంతో తిలకించారు.

అదే వాళ్లు ఇంద్రధనుస్సుని ఆఖరిసారి సూడడం!

★★★

తనకి అప్పుడు నాలుగేళ్లు. తన అన్నయ్యతో వున్నాడు. ఆ చిత్రంతో తన మనసులో ప్రత్యక్షమయింది. వాళ్లిద్దరూ తోటలో వున్నారు. ఆ తోట అంతా వేసవి కాలపు గులాబీల పరిమళాలతో గుబాళిస్తోంది. ఇద్దరి దగ్గరా రంగు రంగుల గాజు గోళీలు వున్నాయి. ఒక దాని తరువాత ఒకటి ఆ గోళీలని వాళ్లు మార్చుకుంటున్నారు. ఒక కన్ను మూసి ఆ గోళీలని సూర్యకాంతికి అభిముఖంగా పెట్టి ఇంకొక కంటితో చూడసాగారు. ఆ గోళీలలో వేల ఇంద్రధనుస్సులని దర్శించగలిగారు.

తన మనసులోత అన్నతో ఆఖరి గోళీని మార్చుకుంటున్న దృశ్యం మెదలదసాగింది. అకస్మాత్తుగా ఒక పెద్ద శబ్దం. భయంకరమైన విస్ఫోటనం. టాక్సీని ఛిన్నాభిన్నం చేంది. ఒక పెద్ద గోతిలోకి తోసింది. ''అక్బర్ ఆగా 'ఘర్మరే బాని హాషేమ్' అని రెండు సార్లు ఆక్రందన చేసాడు.

వెంటనే భయంకరమైన నిశ్శబ్దం. తను లేచి నిలబడి సహాయపడదామని అనుకున్నాడు. శక్తినంతా కూడదీసుకుని ప్రయత్నించాడు ఫలితం శూన్యం. అతని పక్కలో ఒక ఇనప ఊచ చొచ్చుకుని పోయింది. వెచ్చని రక్తం స్రవిస్తోంది. ఎలాగో కళ్లు తెరవగలిగాడు. నుదుటి నించి రక్తం జారి కళ్లనీ, ముఖాన్నీ కప్పివేసింది. ఏమయిందో ఆలోచించడానికి ప్రయత్నం చేసాడు. కాని మనసు అతని వశంలో లేదు. ఏదో నల్లని శూన్యంలోకి తన సర్వస్వమూ చేరుకుంటున్న భావన. తన శరీరంలోని ప్రతీ కణమూ ఏదో విశాలమైన ప్రదేశంలోకి విసిరివెయ్యబడినట్లు వుంది. దృష్టి తగ్గుతున్న కళ్లలో ఏదో వొక స్వప్నంలా వొక ప్రకాశిస్తున్న స్ఫటికాన్ని చూస్తున్నాడు సిమీన్, తారానె తన పక్కన వున్నాడు. తమ మొలలకి తగిలించుకున్న పిల్లవాళ్లని అందరూ చూస్తున్నారు. ఆ పిల్లవాళ్లు హుషారుగా కేరింతలు కొడుతూ గంతులు వేస్తున్నారు. వాళ్లుద వేసే ప్రతీ గంతుతోటీ ఆ ప్రదేశమంతా వేయి ఇంద్రధనుస్సులతో వెలిగిపోతోంది. పిల్లలు అదృశ్యమయిపోయారు.

వెలుతురూ, దుమ్మూ కలిసిపోయాయి. ఆకాశంలో మబ్బులు, సూర్యుడూ, చంద్రుడూ, నక్షత్రాలూ అంత ఎత్తుగా పైకి ఎగసిపోయాయి. మళ్లీ అన్నీ వెలవెల పోయాయి. అన్నీ కళావిహీనంగా తయారయ్యాయి. నల్లని శూన్యం అతణ్ణి ఆక్రమించసాగింది. ఏదో సుదూర తీరాల నుంచి, ప్రపంచానికి ఆవలిగట్టు నుంచి, కాలానికి ఆరంభం నుంచి, బహుశ సృష్టి ఆది నుంచి ఏవో శబ్దాలు వినిపించసాగాయి. మళ్లీ అన్నీ మాయమవసాగాయి. అంతలో, విశ్వమంతా నిశ్శబ్దంగా నిలబడిపోయింది.

★



కొండ పైకి ఎక్కడం మొదలు పెట్టకుండానే ఉరుములు, మెరుపులు ఆకాశాన్ని హడలుకొట్టాయి. కుంభవృష్టి. మొదలు పెట్టినంత తొందరగానే వర్షం అకస్మాత్తుగా ఆగిపోయింది. సూర్యుడు తన కిరణాలతో మబ్బులని చీల్చుకుని వచ్చి నీలాకాశంపై రమ్యమైన ఇంద్రధనుస్సుని చిత్రించాడు.

# అపజయాలే విజయాలు



సినిమా రంగంలో అడుగు పెడుతూనే విజయం చేజిక్కించుకోవాలంటే చాలా కష్టం. ఆ అదృష్టం అందరికీ దక్కదు. పాపం అసిన్‌కి కూడా ఆ అదృష్టం దక్కలేదు. ఆమె మలయాళంలో మెదటిసారిగా నటించింది. నటించిన ఆ సినిమా పెద్ద ఫ్లాప్! అయితే నిరాశ పడలేదామె. అవకాశాల కోసం వేచి చూస్తూ కూర్చుంది. అవకాశం వచ్చింది. పూరీ జగన్నాథ్ తన సినిమా 'అమ్మా, నాన్న, ఓ తమిళ అమ్మాయి'లో అవకాశం ఇచ్చారు. ఆ సినిమా పెద్ద హిట్! ఆ తర్వాత వెనక్కి తిరిగి చూడడం లేదామె. అన్నీ హిట్లే హిట్లు! అందుకనే అసిన్ 'అపజయం వచ్చిందని బాధ పడకూడదు. విజయం కోసం వేచి చూడాలి! అంతే కాదు, అసలు అపజయాలే విజయాలకు సోపానాలు' అంటుంది.